# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 125 గుంటూరు, గురువారం 15- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-










## తమిళనాడుపై బీజేపీ స్పెషల్ ఫోకస్..

### పొంగల్ వేడుకల్లో మోదీ సందడి.. త్వరలో మరో భారీ పర్యటన!

**జనవరి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేంద్రమంత్రి ఎల్. మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనడం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. పండుగ సంప్రదాయాలను గౌరవిస్తూనే, తమిళ సంస్కృతి పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకునేందుకు మోదీ ఈ వేదికను వాడుకున్నారు. ముఖ్యంగా తన ప్రసంగంలో తమిళ పదాలను విరివిగా ఉపయోగిస్తూ అక్కడి ప్రజల మనసు గెలుచుకునే ప్రయత్నం చేశారు. ఈ పరిణామం కేవలం పండుగ సంబరం మాత్రమే కాదని, రాబోయే ఎన్నికల కోసం దక్షిణాదిలో పాగా వేసే వ్యూహంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ అగ్రనాయకత్వం ఇప్పటి నుంచే పావులు కదుపుతోంది. గత కొంతకాలంగా "తమిళ కాశీ సంగమం" వంటి కార్యక్రమాల ద్వారా ఆ రాష్ట్ర ప్రజలతో మమేకమవుతున్న బీజేపీ, ఈసారి ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని పట్టుదలతో ఉంది. కమలనాథులు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ద్రావిడ రాజకీయాల కోటలో తమదైన ముద్ర వేయాలని, ఈసారి కచ్చితంగా పాగా వేస్తామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం



చేస్తున్నారు.ప్రధాని మోదీ తన ప్రసంగాల్లో తమిళ భాషా గొప్పతనాన్ని, ప్రాచీనతను పదే పదే ప్రస్తావించడం వెనుక ఒక బలమైన రాజకీయ సందేశం కనిపిస్తోంది. కేవలం అభివృద్ధి మంత్రమే కాకుండా, తమిళ అస్తిత్వాన్ని గౌరవిస్తామనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడం ద్వారా ప్రాంతీయ పార్టీల ఆధిపత్యానికి గండి కొట్టాలని బీజేపీ భావిస్తోంది. మురుగన్ ఇంటి వేడుకల్లో మోదీ పాల్గొనడం వల్ల సామాజిక సమీకరణాలు కూడా తమకు అనుకూలంగా మారుతాయని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ వ్యూహం రాబోయే ఎన్నికల్లో ఓట్ల రూపంలో మారుతుందో లేదో వేచి చూడాలి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఊతమిచ్చేలా ఈ నెలాఖరులో ప్రధాని మోదీ మరోసారి తమిళనాడులో పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, భారీ బహిరంగ సభలో కూడా ప్రసంగించే అవకాశం ఉంది. మోదీ పర్యటనలు వరుసగా ఉండటం చూస్తుంటే, తమిళనాడును బీజేపీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అర్థమవుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో తమ ఉనికిని చాటుకోవడమే కాకుండా, అధికార పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా మోదీ టీమ్ ప్రణాళికలు రచిస్తోంది.

## నారావారిపల్లెలో సీఎం ఇంటి ముందు

## పురుగుల మందు తాగిన రైతు




**జనవరి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతి జిల్లాలోని నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు ఇంటిముందు ఓ రైతు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. పండుగకు సొంతూరు వచ్చిన సీఎం చంద్రబాబు.. స్వగ్రామంలోనే ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం నాగి రాజయ్య గారి పల్లి నుంచి వినతి పత్రం ఇచ్చేందుకు గోవిందరెడ్డి అనే రైతు ఉదయమే సీఎం ఇంటివద్దకు వచ్చాడు. అర్జీ ఇచ్చిన అనంతరం బయటకొచ్చిన రైతు.. తన సమస్యకు పరిష్కారం లభించలేదని అనుకొని.. తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగాడు. దీంతో అతడిని హుటాహుటిన నారావారిపల్లె ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

## భారత పౌరులకు కేంద్రం అత్యవసర హెచ్చరికలు



**జనవరి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. ఇరాన్‌లో చిక్కుకున్న పౌరులను తక్షణమే దేశం విడిచి రావాలని భారత్ అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్ అంతటా చెలరేగుతున్న నిరసనలు.. అమెరికా దాడి చేసే అవకాశాలు ఉన్నాయన్న సంకేతాల నేపథ్యంలో బుధవారం భారత రాయబార కార్యాలయం లీవ్ ఇరాన్ అంటూ ప్రకటన విడుదల చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయ విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారవేత్తలు, యాత్రికులు అందుబాటులో ఉన్న విమాన సర్వీసులు

2లో

# ఇరాన్‌పై అమెరికా దాడి..

## భారత పౌరులకు కేంద్రం అత్యవసర హెచ్చరికలు

లేదా ఇతర రవాణా మార్గాల ద్వారా వెంటనే దేశం విడిచి వెళ్లాలని సూచించింది. తదుపరి నోటీసు ఇచ్చే వరకు భారతీయులు ఎవరూ ఇరాన్‌కు వెళ్లవద్దని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. టెహ్రాన్‌లోని భారత ఎంబసీ అత్యవసర సహాయం కోసం ప్రత్యేక ఫోన్ నంబర్లు, ఈ-మెయిల్ ఐడీలను అందుబాటులోకి తీసుకువచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్ పాలకులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నిరసనకారులపై హింసను ఆపకపోతే అమెరికా సైన్యం రంగంలోకి దిగుతుందని.. సహాయం త్వరలోనే అందుతుంది అని ట్రంప్ పేర్కొన్నారు.


ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరం నుంచి బీ-52 బాంబర్లు, కేసీ-135 ట్యాంకర్లు సిద్ధమవుతున్నట్లు నివేదికలు అందుతున్నాయి. ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ దారుణంగా పడిపోవడంతో గత మూడు వారాలుగా దేశవ్యాప్తంగా నిరసనలు మిన్నంటుతున్నాయి. భద్రతా దళాల కాల్పుల్లో ఇప్పటివరకు సుమారు 2,500 మందికి పైగా మరణించినట్లు అనధికారిక లెక్కలు చెబుతున్నాయి.

ఇరాన్‌లో ప్రస్తుతం 180కి పైగా నగరాల్లో నిరసనలు కొనసాగుతున్నాయి. దీంతో ఇరాన్ ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను పూర్తిగా నిలిపివేసింది. నిరసనకారులకు మరణశిక్షలు అమలు చేస్తామని ఇరాన్ న్యాయశాఖ ఇప్పటికే ప్రకటించడంతో.. ప్రస్తుత పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసింది.

ఇరాన్‌లో ఆందోళనకారులను అణచివేసేందుకు అక్కడి ప్రభుత్వం భారీ విధ్వంసాన్ని సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్ని వారాలుగా సాగుతున్న ఈ నిరసనల్లో వేల సంఖ్యలో చనిపోవడం ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఇప్పటిదాకా 2,571 మంది చనిపోయినట్లు అమెరికా కేంద్రంగా పని చేసే మానవ హక్కుల ఉద్యమకారుల వార్తా సంస్థ బుధవారం తెలిపింది. ఇందులో 2,403 మంది నిరసనకారులు, 147 మంది భద్రతా సిబ్బంది, ప్రభుత్వ అధికారులు ఉన్నట్లు సమాచారం.

ఇక ఈ ఉద్రిక్తతలతో సంబంధం లేని 12 మంది చిన్న పిల్లలు.. మరో 9 మంది ప్రజలు మృతి చెందినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇప్పటివరకు 18 వేల మందికి పైగా ఆందోళనకారులను అరెస్ట్ చేశారు. మరోవైపు.. ఈ ఆందోళనలతో ఇరాన్‌లో ఇంటర్నెట్, ఎస్ఎంఎస్ సేవలను నిలిపివేశారు. అయితే కమ్యూనికేషన్ కోసం శాటిలైట్ ఇంటర్నెట్ ప్రొవైడర్ స్టార్‌లింక్ ఫ్రీగా సేవలు అందిస్తున్నట్లు మానవ హక్కుల సంఘాలు చెప్పగా.. స్టార్‌లింక్ మాత్రం ఇంకా ధృవీకరించలేదు.

# పేదల ఆకలి తెలిసిన నాగరాజు



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 14** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెం శ్రీ మురళి మోహన బయిల్డ్ అండ్ రా రైస్ మిల్లు మేనేజర్ కొండా నాగరాజు పండగ రోజులలో స్వర్గస్తులయిన తమ పెద్దల ఆత్మ శాంతి కోరుతూ బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు అనగా బుధవారం నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. తన తండ్రి స్వర్గీయ జగన్నాధరావు, తల్లి స్వర్గీయ కృష్ణ వేణి సోదరి స్వర్గీయ ప్రభ ల ఆత్మ శాంతి కోరుతూ ఈ అన్నదానం పండగ రోజున జరిపించారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గస్తులైన జగన్నాధరావు కృష్ణ వేణి, ప్రభ ల ఆత్మ శాంతి కోరుతూ ప్రార్థన చేశారు. బ్రతికి ఉన్న తల్లి తండ్రులను, తోడబట్టిన వారిని సైతం పట్టించుకోని ఈ రోజులలో కూడా చనిపోయిన తన వారిపై ఉన్న ప్రేమను నాగరాజు ఈ విధంగా చాటుకొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ నాగరాజు వారు తమ పెద్దలకు ఇచ్చే గౌరవం ప్రేమ చూస్తుంటే వారిపై గౌరవం పెరుగుతుందని, ఇటువంటి వారు నేటి సమాజం కి ఆదర్శంగా ఉంటారని తెలుపుతూ స్వర్గీయ జగన్నాధరావు, స్వర్గీయ కృష్ణ వేణి, స్వర్గీయ ప్రభ ల ఆత్మ శాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కని పెంచి పెద్ద చేసిన తల్లి తండ్రుల కోసం ఏమి చేసినా తక్కువనే అని, కనపడే దేవతా మూర్తులు తల్లి తండ్రి అని, రక్తం పంచుకు పుట్టిన సోదరి తో ఉన్న అనుబంధం మరువలేనిదని, ఈనాటి నా జీవితం వారిదే అని అయన బావోద్వేగం కు లోనయ్యారు.ఏది ఏమైనా పేదలంటే ప్రాణం గా చూస్తున్న నాగరాజు వారి కుటుంబం నకు ట్రస్ట్ కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

# గొర్రెల దొంగతనం కేసు చేదింపు

## ఇరువురిని అరెస్టు చేసిన పోలీసులు.





**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 14 రిపోర్టర్ సి. రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, గ్రామం చెందిన బాలచిన్న నెట్టికంటయ్యకు చెందిన 35 గొర్రెలు అపహరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ ఎస్ పి రోహిత్ కుమార్, ఆదేశాల మేరకు పెద్దవడుగూరు, సిఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది విచారణ చేపట్టి రాబడిన సమాచారం మేరకు బుక్కరాయసముద్రం ప్రాంతంలో ఉదయం ఇరువురిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అరెస్టు అయిన ఇద్దరిలో విజయ్ కుమార్ ముఖ్యుడు ఇతనిపై పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసులు నమోదయి జైలుకు వెళ్లి వచ్చినాడు ఇతను ఇతనితో పాటు ఇతను స్నేహితులు కలిసి ముదిగుబ్బ పెద్దవడుగూరు, సింహాద్రిపురం లలో పోలీస్ స్టేషన్ల పరిధిలోని దొంగతనం చేసిన గొర్రెలు పొట్టేలు మేకలను బుకారాయసముద్రం పరిధిలోని విరుపాక్షణాలలో దాచి ఉంచినారు. నిందితుల వివరాలను వెల్లడించిన ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి

(1) దేరంగుల విజయ్ 21సం,, ఇందిరమ్మ కాలనీ రాప్తాడు

(2) మొండి నాగార్జున 21 సం,, వీరి వద్దనుండి 30 గొర్రెలు 31 మేకలు 12 పొట్టేలు మరియు టాటా పికప్ గుడ్ వాహనం స్వాధీనం చేసుకున్నారు.

# కర్ణాటక సీఎం పీఠంపై సస్పెన్స్.. రాహుల్ గాంధీతో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ భేటీ



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 14,** కర్ణాటక రాజకీయాల్లో గత కొంతకాలంగా సాగుతున్న ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మంగళవారం మైసూరు పర్యటనకు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ విడివిడిగా కలిసి.. రాష్ట్రంలో నెలకొన్న అనిశ్చితికి ముగింపు పలకాలని కోరినట్లు తెలుస్తోంది. మైసూరు ఎయిర్‌పోర్టులో జరిగిన ఈ భేటీలో.. నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాల వల్ల కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రభావం పడుతోందని అటు సిద్ధు, ఇటు డీకే ఇద్దరు నేతలు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎం లేవనెత్తిన ఈ అంశంపై స్పందించిన రాహుల్ గాంధీ.. సంక్రాంతి తర్వాత ఢిల్లీకి రావాలని.. అక్కడ అధిష్టానంతో కలిసి పూర్తిస్థాయిలో చర్చిద్దామని సూచించినట్లు సమాచారం. కర్ణాటక ముఖ్యమంత్రిగా తన పదవిని కాపాడుకోవడంతో పాటు.. రాష్ట్ర కేబినెట్‌లో మార్పులు చేర్పులు చేయాలని రాహుల్ గాంధీని సిద్ధరామయ్య కోరారు. అదే సమయంలో పనితీరు సరిగ్గా లేని మంత్రులను తొలగించి.. కొత్తవారికి అవకాశం ఇవ్వడం ద్వారా పార్టీలో అసంతృప్తిని తగ్గించవచ్చని ఆయన భావిస్తున్నారు.

డీకే శివకుమార్ వర్గం ఆశలు2023 ఎన్నికల విజయం తర్వాత.. డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవిని ఆశించారు. అయితే.. అధిష్టానం నచ్చజెప్పడంతో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అప్పట్లో కుదిరిన రొటేషనల్ సీఎం (పదవీకాలం పంపకం) ఒప్పందం ప్రకారం.. రెండున్నరేళ్ల తర్వాత తనకు అవకాశం ఇవ్వాలని డీకే శివకుమార్ వర్గం గట్టిగా కోరుతోంది.

మరోవైపు.. కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై బయట జరుగుతున్న ప్రచారంపై ఇద్దరు నేతలు భిన్నంగా స్పందించడం గమనార్హం. కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గందరగోళం లేదని.. ఇవన్నీ మీడియా సృష్టిస్తున్న ఊహాగానాలేనని సిద్ధరామయ్య కొట్టిపారేశారు. కర్ణాటకలో నాయకత్వ మార్పు అనే ప్రశ్నే లేదని తేల్చి చెప్పారు. మరోవైపు.. ఇదే విషయంపై స్పందించిన డీకే శివకుమార్.. తాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని అని.. రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత అని.. తమ మధ్య జరిగిన చర్చలు అన్నింటినీ బయటికి చెప్పలేమని పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి అంశాలపై రాహుల్ గాంధీకి వివరించినట్లు డీకేఎస్ చెప్పారు.

2023 మే నెలలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. అయితే కర్ణాటక సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఇద్దరు నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఢిల్లీలో సుదీర్ఘ చర్చల తర్వాత సిద్ధరామయ్యకు సీఎం పదవి.. డీకే శివకుమార్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు పీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. అయితే అధికారికంగా బయటికి ప్రకటించకపోయినప్పటికీ.. 30 నెలల తర్వాత డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారనే ప్రచారం అప్పటి నుంచి సాగుతోంది.

# క్రోసూరు మండలం దోడ్లేరులో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు.



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించిన ఎమ్మెల్యే. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే భారత సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలిపేలా సంక్రాంతి సంబరాలను నిర్వహించడం అభినందనీయమన్న ఎమ్మెల్యే. ఈ సంక్రాంతి ప్రతి ఇంట్లో సంతోషం,ఆరోగ్యం,అభివృద్ధిని



తీసుకురావాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే. ప్రజల జీవితాల్లో సంతోషాలను నింపేలా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్న ఎమ్మెల్యే. ఈ యొక్క కార్యక్రమంలో క్రోసూరు మండలం టిడిపి మండల అధ్యక్షులు మొగల్ జాను నలగాల కోటి మన్నం శ్రీనివాసరావు ఏపూరి నాగేశ్వరరావు అచ్చంపేట మండలం టిడిపి అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం డాక్టర్ షరీఫ్ తదితరి నాయకులు పాల్గొన్నారు

# దొడ్లేరులో మోత మోగిన సంక్రాంతి సంబరాలు పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** క్రోసూరు మండల పార్టీ అధ్యక్షులు షేక్ మొఘల్ జాన్ ఆధ్వర్యంలో దోడ్లేరులో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించిన ఎమ్మెల్యే

ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే

వైనార్టీ నాయకుడు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్న ఎమ్మెల్యే.



భారత సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలిపేలా సంక్రాంతి సంబరాలను నిర్వహించడం శుభపరిణామన్న ఎమ్మెల్యే.

ఈ సంక్రాంతి ప్రతి ఇంట్లో సంతోషం,ఆరోగ్యం,అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే.

కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జానీ , సంగం డైరీ మాజీ చైర్మన్ కిలారి రాజన్ బాబు , అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, నియోజకవర్గ సీనియర్ ఏపూరి నాగేశ్వరరావు, గాదె సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మన శంకర ఇక లేరు-పల్లె ఆయనను మరువలేదు

## నేడు శంకర జయంతి వేడుకలు.



పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 14 రిపోర్టర్ సి.రాము : పెద్దవడుగూరు గ్రామం. ఇది మండల కేంద్రం.. ఇంత పెద్ద గ్రామంలో ప్రజలందరికీ ఆత్మీయుడిగా మెలసిన శంకర గత ఏడాది ఏప్రిల్ లో అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. ఆయన మంచితనం, వ్యక్తిత్వం బ్రతికి ఉన్నంత కాలం అందరిని ఆకట్టుకుని ప్రజల హృదయాలలో చిరకాలం నిలిచేలా చేసింది. ఈ కారణంగా ఆయనకు అంతిమ నివాళి అర్పించేందుకు గతంలో మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జే.సి.ప్రభాకర్ రెడ్డి తో పాటు నియోజక వర్గంలోని ప్రముఖ రాజకీయ నాయకులు చాలా మంది హాజరు కావడం జరిగింది గ్రామం మొత్తం ఒక మంచి ఆత్మీయుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. శంకర కుమారుడు వై.రామాంజనేయులు సీనియర్ పాత్రికేయుడిగా పనిచేస్తూ తండ్రిని బ్రతికించునేందుకు అన్ని విధాలా



ప్రయత్నం చేశాడు. కర్నూలు, హైదరాబాద్ లాంటి పెద్ద నగరాలలో పేరు పొందిన కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించినా ఫలితం లేకుండా పోయింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆయన బ్రతకలేదు. కుటుంబం , బంధువులు, ఆత్మీయులు మొత్తం ఆయన మృతితో దుఃఖ సాగరంలో మునిగిపోయారు.కాగా శంకర జన్మదినం వేడుకలు ప్రతి ఏటా సంక్రాంతి రోజు నిర్వహించే అనవాయితీ కొనసాగింది.. కాగా ఆయన ఇటీవల మృతి చెందడంతో మళ్ళీ ఈ ఏడాది సంక్రాంతి కి ఆయన జయంతి సందర్భంగా అందరి మదిలో గుర్తుకి వచ్చి ఆవేదన చెందుతున్నారు.ఏది ఏమైనా ఆయన మృతి చాలా మందికి తీరని లోటుగా మారిం

# గాదె పుట్టినరోజు వేడుకలలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంతరంగిక సిబ్బంది విజయ్ బాబు, పుల్లారావు, నరేష్ స్టాలిన్ తదితరులు గాదె వెంకటేశ్వరరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన గుంజా గంగారావు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన నియోజకవర్గ బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజ గంగారావు బుధవారం నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఇంట్లో సంతోషంగా పండుగ జరుపుకోవాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని, కూటమి ప్రభుత్వంపై ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని, భాష్యం ప్రవీణ్ గారి ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు .


## సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన సౌమిత్ చౌదరి



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామానికి చెందిన మేదరమెట్ల సౌమిత్ చౌదరి . సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త వెలుగులకు స్వాగతం పలుకే ఈ సంక్రాంతి మీ జీవితాల్లో కొత్త ఆశలు, లక్ష్యాలు, విజయాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, అడుగడుగునా అభివృద్ధి, సమృద్ధి కలుగాలని, కూటమి ప్రభుత్వంపై భగవంతుని ఆశీస్సులు మరియు పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారి కుటుంబం పై భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ భోగి – సంక్రాంతి – కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు సౌ మిత్ చౌదరి

## ప్రజల్లో క్రేజ్ తగ్గని కొమ్మాలపాటి

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మరియు పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ కి ప్రజల్లో ఏమాత్రం క్రేజీ తగ్గలేదు. ఆయన ఎక్కడకు వచ్చిన ఒక పండగ వాతావరణం ఆ గ్రామంలో ఆ నియోజకవర్గంలో ఆ జిల్లాలో ఉంటుంది. అంతగా ఆయన ప్రజల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సొంతం చేసుకున్నారు. ఒక కార్యకర్త మంచి చెడ్డలు చూడాలంటే ఆర్థిక పరిస్థితి చూడాలంటే కొమ్మలపాటి ఒక్కడే మగోడు అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఆయనను ఏ పదవి ఇవ్వకుండా పక్కన పెడతం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు జీర్ణించుకోలేకపో తున్నారు. ఆయనకు చంద్రబాబు గత సార్వత్రిక ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో క్రోసూరు గ్రామంలో తెలుగు తమ్ములు సాక్షిగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎమ్మెల్సీ ఇచ్చిన దాకా ఏదో ఒక పెద్ద పదవి ఇచ్చి ప్రజాక్షేత్రంలో కొనసాగించాలని, ప్రజలకు సేవ చేసే వారిని పార్టీకి మేలు కలిగించే వారిని పక్కన పెడతాం పార్టీ నష్టపోవడానికి ఎంతచేటో తర్వాత కార్యకర్తలు చూపిస్తారని ప్రజలు కూడా హెచ్చరిస్తున్నారు అసలు మరి ముఖ్యంగా కొమ్మాలపాటికి ఏ పదవి లేకపోవటం కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. సీనియర్ నాయకులు కూడా మేధావులు సైతం నిపుణులు సైతం ఇదే బాధను వ్యక్తపరుస్తున్నారు. ఇలాంటివారిని పక్కన పెడతాం పార్టీకే నష్టమని ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడిన మాట్లాడుకుంటున్నారు . సీనియర్లు లేకపోతే జూనియర్లకు ఏమి రాజకీయం తెలిసిద్ధి ఆవేశం తప్ప అని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా సీనియర్ నాయకులంటున్నారు . కుటుంబానికి పెద్ద ఉండాలని ఉంటేనే కదా పిల్లలకు బ్రతుకుతెరువు నేర్పేదని సీనియర్ నాయకులు అంటున్నారు . అసలు కొమ్మాలపాటికి ఏమీ వయసు పోయిందని ఆయనను పక్కన పెట్టడం బహిరంగంగా ప్రజలకు కూడా మింగుడు పడనే విషయంగా ఈ విషయం తయారైంది . వెంటనే తెలుగుదేశం పార్టీ కొమ్మలపాటికి మంచి పదవి ఇచ్చి వచ్చే ఎన్నికలకు పార్టీని పల్నాడు జిల్లాలో పెదకూరపాడు నియోజకవర్గంలో బలోపేతం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలంటున్నారు .



# సంక్రాంతి సంబరాల్లో వేగుంట రాణి





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ మహిళా నేత, పెదకూరపాడు నియోజకవర్గ సీనియర్ మహిళా నాయకురాలు , తెలుగు మహిళా డైనమిక్ లేడీ నియోజకవర్గం క్రోసూరు గ్రామంలోని ఊటుకూరు గ్రామ సర్పంచ్ వేగుంట రాణి సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు బుధవారం భోగి పండుగ ను ఊటుకూరు గ్రామంలో కుటుంబంతో సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుభాకష్టాలు, బాధలను ఈ భోగి మంటల్లో వేసి “ఆ అగ్నిదేవుడికి ఆహుతి ఇద్దామని ఈ భోగి రోజున రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ, భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు

భోగ భాగ్యాన్ని ఇచ్చే భోగి, సరదాల నిచ్చే సంక్రాంతి,కమ్మని కనుమ,
రంగు రంగుల ముగ్గులు
పతంగుల రెపరెపలు
పిండి వంటల పరిమళాలు
భోగి మంటల వెచ్చదనం

ఈ కొత్త సంవత్సరంలో ఈ భోగి పండుగ మీ అందరి జీవితాల్లో కొత్త వెలుగులని నింపాలని మీకు మీ కుటుంబాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆమె, ఆమె కొడుకు సురేష్ కుమార్ మనసారా కోరుకున్నారు.

## అవుకు నూతన ఎస్సై అశోకుని మర్యాదపూర్వకం కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు



క్రైమ్ కౌంటర్ న్యూస్ : అవుకు అవుకు మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జి .అశోక్ ను మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్పి మండల అధ్యక్షులు సాంబుగాళ్ళ మద్దిలేటి బుధవారం అవుకు పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం కేక్ కటింగ్ చేయించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు అవుకు మండలం ఎంఎస్పి గౌరవ అధ్యక్షులు నిచ్చెన మెట్ల మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు సాత్రి బాలరాజు ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షులు మిద్దె బాలు, మండల ఉపాధ్యక్షుడు సన, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలపాడు బాలయ్య కోశాధికారి సాత్రి పండు కలిసి ఎస్ఐ అశోక్ ని శాలువా. పూలమాలవేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

## మహిళలకు రూ.1,500 ఎప్పుడు ఇస్తారు: షర్మిల



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 14, కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా.. మహాశక్తి పథకాన్ని అమలు చేయలేదని మండిపడ్డారు. పండుగల పేరుతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆడబిడ్డ నిధి పథకం ప్రకారం 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ప్రతి నెల రూ.1500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## అత్తలూరు గ్రామంలో ఎమ్మెల్యే ప్రవీణ్ ప్రత్యేక పూజలు





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి మండలం అత్తలూరు గ్రామంలోని శ్రీ సాంప్రదాయ పీఠం నందు సంక్రాంతి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ఉసభ్యులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే నియమించాలి

### అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ




క్రైమ్ కౌంటర్ న్యూస్ : నంద్యాల మానవ హక్కుల పరిరక్షణ కై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ నూతన చైర్మన్ ఉ సభ్యులను ప్రభుత్వం వెంటనే నియమించాలని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి అన్నారు అనంతరం ఆయన నంద్యాల పట్టణంలోని మానవ హక్కుల సంస్థ కార్యాలయంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటుచేసిన మానవ హక్కుల కమిషన్ ద్వారా హక్కుల పరిరక్షణకై సామాన్య ప్రజలకు పౌరులకు ఎటువంటి సందర్భాల్లో మానవ హక్కులకు ఉల్లంఘన జరగకుండా కుల మత జాతి లింగ బేధాలు లేకుండా అందరికీ సమన్యాయంగా సమానంగా న్యాయం చేకూరే విధంగా మానవ హక్కుల కమిషన్ పాత్ర పోషిస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ఉ సభ్యులను వెంటనే నియమించాలని పెండింగులో ఉన్న కేసులను కూడా యధా విధిగా సకాలంలో మానవ హక్కుల కమిషన్ ద్వారా పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు




# పౌరసత్వంపై సందేహం ఉంటే ఓటు హక్కు తొలగించవచ్చా?

క్రైమ్ కౌంటర్ న్యూస్, జనవరి 14 వ్యక్తి పౌరసత్వంపై తుది నిర్ణయం వెలువడక ముందే ఓటరు జాబితా నుంచి వారి పేరును తొలగించే అధికారం ఎన్నికల సంఘానికి ఉందా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దేశ పౌరసత్వం అన్నది ఒక వ్యక్తి ప్రాథమిక హక్కులతో ముడిపడి ఉన్న అంశమని, దానిపై స్పష్టత రాకుండా ఓటు హక్కును నిరాకరించడంపై న్యాయస్థానం ఆరా తీసింది. దీనిపై దాఖలైన ఒక ప్రత్యేక వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం, ఈ ప్రక్రియలో అనుసరిస్తున్న నిబంధనలను వివరించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఙజ) ఆదేశించింది.



ఎన్నికల సంఘం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ద్వివేది వాదనలు వినిపిస్తూ, పౌరసత్వానికి సంబంధించిన అంశాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదించిన తర్వాతే ఈసీ తదుపరి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అయితే, కేంద్రం నుంచి తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాల్సిన అవసరం లేకుండానే, ప్రాథమిక ఆధారాల బట్టి ఓటరు పేరును తొలగించే వెసులుబాటు ఈసీకి ఉందని ఆయన వివరించారు. ఈ నిర్ణయం తీసుకునే క్రమంలో చట్టపరమైన నిబంధనలను పాటిస్తామని, ఒకవేళ పేరు తొలగింపునకు గురైన వ్యక్తికి అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని స్పష్టం చేశారు.

ఓటర్ల జాబితా సవరణ అనేది నిరంతర ప్రక్రియ అని, కేవలం ఒక వ్యక్తి లేదా కొందరి పౌరసత్వ వివాదాల కోసం మొత్తం ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడం సాధ్యం కాదని ఈసీ న్యాయవాది కోర్టుకు విన్నవించారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపినప్పుడు ఎవరైనా అనర్హులుగా తేలితే, వారిని ఓటరు జాబితా నుంచి తొలగించడం ద్వారా ఎన్నికల పారదర్శకతను కాపాడవచ్చని ఆయన వాదించారు. పౌరసత్వంపై తుది తీర్పు వచ్చే వరకు ఓటు వేయనివ్వడం వల్ల రాజ్యాంగపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఈసీ అభిప్రాయపడింది. ఈ కేసు విచారణలో భాగంగా సుప్రీంకోర్టు పౌరసత్వ నిర్ధారణ ప్రక్రియలో పారదర్శకత ఎంతవరకు ఉందో పరిశీలిస్తోంది. పౌరసత్వం ఇంకా తేలని వ్యక్తుల విషయంలో ఈసీ తీసుకునే నిర్ణయాలు వారి ప్రాథమిక హక్కులను హరించకూడదని న్యాయ నిపుణులు భావిస్తున్నారు. ఈ వివాదంపై తదుపరి విచారణలో కేంద్రం మరియు ఈసీ సమర్పించే అదనపు నివేదికల ఆధారంగా అత్యున్నత న్యాయస్థానం కీలక మార్గదర్శకాలు జారీ చేసే అవకాశం ఉంది.

# అన్నదాత మూడో విడతపై కీలక ప్రకటన



క్రైమ్ కౌంటర్ న్యూస్, జనవరి 14 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలు, నిర్ణయాలు అమలు చేస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రైతుల ఖాతాల్లో రూ. 9,789 కోట్లను జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపింది. రైతుల సంక్షేమం కోసం ధాన్యం సేకరణ, 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాలను అమలు చేయడమే కాక, ఈ సంవత్సరం కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు సహాయం అందిస్తున్నామని ప్రకటించింది. ముఖ్యంగా, ధాన్యం కొనుగోలు చేసిన గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నామని, ఇది గత ప్రభుత్వాల కంటే భిన్నమని పేర్కొంది.

ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ హయాంలో రైతుల ఇళ్లలో నిజమైన సంక్రాంతి జరుపుకుంటున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందని, రైతుల కష్టాన్ని దళారులు, ఆ పార్టీ నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. అయితే తాము ఆ వ్యవస్థను మార్చి, గిట్టుబాటు ధరను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు దాదాపు రూ. 10 వేల కోట్ల వరకు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రతి రైతు ఇంట్లో సిరుల పంట పండుతుందని నిరూపించామని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు 6,76,848 మంది రైతుల నుంచి 41.27 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, దీని విలువ రూ. 9,789 కోట్లు అని మంత్రి మనోహర్ వెల్లడించారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను కేవలం 4 గంటల్లోనే పూర్తి చేశామని మంత్రి మనోహర్ తెలిపారు. తాజాగా రూ. 10 వేల కోట్ల రికార్డు స్థాయి చెల్లింపుల లక్ష్యాన్ని అధిగమించామని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరగలేదని అన్నారు. గత ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులను నెలల తరబడి రైతుల ఖాతాల్లో జమ చేయలేదని విమర్శించారు. ఉభయ గోదావరి జిల్లాల్లో 98 శాతం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయగా, కాకినాడ జిల్లాలో 97 శాతం ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. 'అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధులపై కూడా కీలక ప్రకటన చేశారు. ఫిబ్రవరి నెలలో అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే అవకాశం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. పీఎం కిసాన్ 22వ విడత నిధులతో పాటుగా ఏపీ ప్రభుత్వం ఈ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయనుందని ప్రకటించారు. ఈ చర్యలన్నీ రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాయని చెప్పుకొచ్చారు.

# ఇండియన్ నేవీలో ఉద్యోగాలు.. జాబ్‌తోపాటు బీటెక్ డిగ్రీ..

క్రైమ్ కౌంటర్ న్యూస్, జనవరి 14భారత నౌకాదళం 2026 విద్యా సంవత్సరానికి గాను 10ం2 (బీటెక్) క్యాడెట్ ఎంట్రీ స్కీమ్ కింద పెళ్లి కాని పురుషులు, మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ ఎగ్జామ్ ద్వారా ఎగ్జిక్యూటివ్, టెక్నికల్ బ్రాంచ్‌ల్లో పర్మనెంట్ కమిషన్డ్ ఆఫీసర్లుగా చేరే అవకాశం లభిస్తుంది. మొత్తం ఎగ్జిక్యూటివ్, టెక్నికల్ బ్రాంచ్‌లు కలిపి 44 ఖాళీలు ఉన్నట్లు నోటిఫికేషన్‌లో ఇండియన్ నేవీ వెల్లడించింది. మహిళల కోటాలో భాగంగా మొత్తం ఖాళీల్లో గరిష్ఠంగా 7 సీట్లు కేటాయించారు. ఈ క్యాడెట్ ఎంట్రీ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 2007 జనవరి 2వ తేదీ నుంచి 2009 జూలై 1వ తేదీ మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. ఈ రెండు తేదీల్లో పుట్టిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక విద్యార్హతల విషయానికి వస్తే.. అభ్యర్థులు ఇంటర్మీడియట్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల్లో కనీసం 70 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. 10వ తరగతి లేదా 12వ తరగతిలో ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు ఉండాలి.అభ్యర్థులు తప్పనిసరిగా జేఈఈ మెయిన్స్ 2025 2025) పరీక్షకు హాజరై ఉండాలి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఆల్ ఇండియా కామన్ ర్యాంక్ లిస్ట్ (సీఆర్ఎల్) ఆధారంగానే అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. జేఈఈ మెయిన్స్ 2025 సీఆర్ఎల్ ర్యాంక్ ఆధారంగా కటాఫ్ నిర్ణయించి అభ్యర్థులను ఎంపిక చేస్తారు. షార్ట్‌లిస్ట్ అయిన వారికి 2026 మార్చి నుంచి బెంగళూరు, భోపాల్, కోల్‌కతా, విశాఖపట్నంలో ఇంటర్వ్యూలు జరుగుతాయి. మొదటిసారి ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూకు హాజరయ్యే వారికి నిబంధనల ప్రకారం 3-టైర్ ఏసీ రైలు ఛార్జీలు రీయింబర్స్ చేస్తారు. ఇక అన్ని దశలు దాటి.. ఎంపికైన వారికి కేరళలోని ఎజిమల ఇండియన్ నావల్ అకాడమీలో ట్రైనింగ్ ఇస్తారు.ఇంటర్వ్యూలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇండియన్ నేవీ ప్రమాణాల ప్రకారం మెడికల్ టెస్టులు నిర్వహిస్తారు. ఎస్ఎస్‌బీ మార్కులు, మెడికల్ ఫిట్‌నెస్ ఆధారంగా అభ్యర్థులకు ఫైనల్ సెలక్షన్ చేస్తారు. దరఖాస్తులకు చివరి తేదీ జనవరి 19వ తేదీ అని ప్రకటించారు. దరఖాస్తు చేసుకునేందుకు ఇండియన్ నేవీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఈ-మెయిల్, మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత లింక్‌పై క్లిక్ చేయాలి. అందులో అడిగిన వివరాలు, విద్యార్హతలు జేఈఈ మెయిన్స్ 2025 సీఆర్ఎల్ ర్యాంక్ ఎంటర్ చేయాలి. అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి ఫామ్‌ను సబ్మిట్ చేయాలి.



# విలువలపై ప్రత్యక్ష దాడి.. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్

క్రైమ్ కౌంటర్ న్యూస్, హైదరాబాద్, జనవరి 14 ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టులను ఏపీ మాజీ సీఎం జగన్ తీవ్రంగా ఖండించారు. బుధవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. జర్నలిస్టుల అరెస్టులు పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై ప్రత్యక్ష దాడిగా ఆయన అభివర్ణించారు.

పండుగ రోజు తలుపులు పగులగొట్టి బలవంతంగా జర్నలిస్టుల ఇండ్లల్లోకి చొరబడి అరెస్ట్ చేయడం దారుణమని పేర్కొన్నారు. అరెస్టులు నిరంకుశ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించాలని, అదే సమయంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ప్రభుత్వాన్ని జగన్ డిమాండ్ చేశారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.